17111

# కొసమెరుపు కథల పోటీలో
# రెండవ బహుమతి(రూ.750) పొందిన కథ

ఊరి పేరు 'తగరపువలస'.
్నంనుండి విజయనగరం వెళ్ళే
ఉంది ఊరు. కలకత్తాకి వెళ్ళే
ాహనం ఆ ఊరుపైనుండే

తే ఆ ఊరుకి
లోమీటర్ల కివతలగా ఓ పెద్ద
రోడ్డుపై. ఆ వొంపు ఎంత
ంలో ఉందంటే దాదాపు రోడ్డు
ాకారంగా తిరిగి ఉంటుం
. పైగా ఆ ఒంపు దగ్గరగా
ు సమీపించేముందే ఓ
డ వరియుండటం మూలాన ఏ
కూడా అక్కడో రోడ్డు
దన్న సంగతి తెలియదు.
్లె దాదాపు ప్రతిరోజూ ఓ పెద్ద
ం జరుగుతూనే ఉంటుం
.

రోడ్డు వొంపుకి ప్రక్కగానే
ు వేసుకుని రోజులు గడుపుకునే
్రకి రోజూ తెల్లవారుతూనే
లేక ఎక్కువ సంఖ్యలో రక్తపు
లో శవాలు కనిపిస్తూనే
ు. దానికి వాళ్ళకి భయంగానీ,
ంగానీ వెయ్యదు. పైగా ఏ

ఉన్నాయి. ఇవన్నీ చూసిన ప్రభుత్వం విశాఖజిల్లా కలెక్టర్‌కీ, పోలీస్ సూపరింటెండెంట్‌కి ఆదేశాలు జారీచేసింది. ఇలా ప్రమాదాలు జరక్కుండా తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోమని.

దాంతో అక్కడో బీట్ కానిస్టేబుల్‌ని రాత్రింబవళ్ళు వేసారు ఏ లారీగానీ, కారుగానీ స్పీడ్‌రూల్స్‌ని అతిక్రమించకుండా. అయినా ఫలితం శూన్యం. ప్రమాదాలు క్రమం తప్పకుండా జరుగుతూనే ఉన్నాయి.

ఇక లాభం లేదనుకుని రోడ్డుపై అరడుగు ఎత్తున స్పీడ్‌బ్రేకర్స్‌ని కట్టించారు ఆ వొంపు దగ్గర. అయినా, ఫలితం శూన్యమే రాత్రిళ్ళు డ్రైవర్‌కుంది? ప్రమాదాలు నిరాఘాటంగానే జరిగిపోతున్నాయి.

ఇన్ని కట్టుదిట్టాలు తీసుకున్నా పరిస్థితి ఏమాత్రం అదుపులోకి రాలేదు సరికదా పగలు కూడా ప్రమాదాలు జరగడం మొదలెట్టాయి.

ఓ రోజు ఆ గుడిసెల్లోని మరో కుర్రాడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉద్రిక్తత పెరిగింది. రెండు లారీల్ని అక్కడికక్కడే నిప్పటించేరు కోపోద్రిక్తులైన అక్కడి ప్రజలు.

అయినా ఫలితం శూన్యం.

ప్రమాదాలు మామూలే.

ఇక మానవ ప్రయత్నాలు

## నూకల సీతారామరావ్

# మలుపులో మెలిక




ఫలించడంలేదు కదా అని అక్కడున్న ప్రజలు ఆ వొంపు మొదట్లో ఓ గుడి కట్టించారు. ఆ గుడి అమ్మవారిది. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నట్టుగా ఆ నల్లపోచమ్మ

రోజైనా అలాంటి ప్రమాదం
్రపోతేనే వాళ్ళాశ్చర్యపోతారు.
ఒకటి రెండుసార్లు ఆ గుడిసెల్లో
వాళ్ళ పిల్లలు ఆడుకుంటూ
పై వెద్తున్న వాహనాల క్రిందపడి
ాలు కోల్పోయిన కేసులూ


ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

"ఇక్కడో పెద్ద ప్రమాదకరమైన వొంపు ఉంది జాగ్రత్త" అన్న బోర్డులు తాటికాయంత అక్షరాల్తో రాసి పెట్టారు. ఆ వొంపు ముందర అటూ ఇటూ అయినా ఆ బోర్డులు చూసే ఓపిక ఏ

దేవాలయం అక్కడ వెలిసినప్పట్నుంచి ప్రమాదాలు పూర్తిగా తగ్గిపోయాయి.

దాంతో అక్కడ్నుంచి వెళ్ళే ప్రతివాహనం తప్పనిసరిగా అక్కడాగి అక్కడుంచబడ్డ హుండీలో కనీసం రెండ్రూపాయలేసి నల్లపోచమ్మకి దండం పెట్టుకుని వెళ్ళడం ఆనవాయితీగా మారింది.

అలా నల్లపోచమ్మ గుడి దగ్గర ఆగకుండా వెళ్ళిన వాహనాలు పది నిముషాల్లోనే ఆ వొంపు ప్రక్కన ఓ పెద్ద ప్రమాదానికి గురైన సంఘటనల తర్వాత నిధిగా అన్ని వాహనాలు





అక్కడాగి నల్లపోచమ్మకి పూజచేసి హుండీలో డబ్బులేసిగాని అక్కడ్నుంచి కదలడంలేదు.

బీట్ కానిస్టేబుల్, స్పీడ్ బ్రేకర్లు కూడాలేవు.

ప్రమాదమైన వొంపు ఉంది జాగ్రత్త అన్న బోర్డులు కూడా మాయమయ్యాయి.

అక్కడ గుడిపెల్లో ఉండే పిల్లలు కూడా రోడ్డుమీద ఎంతో నిర్లక్ష్యంగా ఆడుకుంటున్నా ప్రమాదాలు కావడం లేదంటే అది కేవలం నల్లపోచమ్మ మహత్యమే అని అందరూ గట్టిగా నమ్మి ఆ నల్లపోచమ్మ దేవతకి నెలకోసారి పశుబలి చేసి శాంతి చేస్తూ ఉంటారు ఆ తల్లి చల్లనిచూపులు కలకాలం ఉండాలని.

ఏది ఏమైనా ఎవరెన్ని చర్యలు తీసుకున్నా అక్కడ ఆగని ప్రమాదాలు నల్లపోచమ్మ మహిమవల్ల అంతా నష్ట మైపోయిందని అటు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ దగ్గర్నుండి ఆ ఊరి పూరిగుడిసెల్లో ఉండే ప్రజలవరకూ అందరూ సంతోషంగా ఉన్నారు.

ఓరోజు నేనూ నా స్నేహితుడు ఫణిరాజు కార్లో ఆ దారినపోతూ ఉంటే పై విషయాలన్నీ ఫణి చెప్పేడు నాకు.

"నువ్వంటే దేవుణ్ణి నమ్మవనుకో కానీ ఇది కళ్ళారా నువ్వే చూస్తున్నావు కదా" అన్నాడు ఫణి.

ఒకసారి నేనా వొంపుని పరికించి చూసాను. అపుడర్థమయింది నాకా నల్లపోచమ్మ మహత్యం.

అక్కడాగిన ప్రతివాహనం పూజ తర్వాత ఆ వొంపుని దాటేంతవరకూ తప్పనిసరిగా మొదటి గేర్‌లో నడపాలి. మరెందుకౌతాయ్ ప్రమాదాలు?

నా హేతువాదంపై నాకు మరింత నమ్మకం పెరిగింది.

అయితే ప్రజలకి ఆ నల్లపోచమ్మపై అనంతంగా ఉన్న నమ్మకం ముందు నా హేతువాదమో లెక్క?

*

## మాకల సీతారామరావ్ పరిచయం



కథలు రాయటం మొదలుపెట్టింది. 1983లో అయినా కథకుడిగా గుర్తింపు ఆంధ్రభూమితో సీతారామాయణం రాయటంతోనే వచ్చింది. దాదాపు అరవైవారాలు సాగిన సీతారామాయణం

ప్రతివారం కొసమెరుపుతోనే ముగియటంవల్ల నాకు కొసమెరుపు కథల పోటీలో పాల్గొనటం కొద్దిగా మలువయ్యింది. మరోసారి నన్ను గుర్తించి మరింత ఉత్సాహంతో మంచి రచనలు చెయ్యటానికి ఈ బహుమతితో నన్ను ప్రోత్సహిస్తున్న ఆంధ్రభూమికి సదా కృతజ్ఞుడ్ని. 'మలుపులోని మెలిక'లోని ప్రతి వాక్యం యథార్థం.

వృత్తిరీత్యా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ఉద్యోగం. ప్రవృత్తిరీత్యా ఆ సంస్థలోని ఉద్యోగుల సంఘానికి కార్యదర్శిని.